## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 218 | గురువారం 13 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# మహిళా సంఘాలకు గోదాములు



- ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే కార్యాచరణ
- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలు పాటించాలి: సీఎం
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సమీక్షకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు

హైదరాబాద్

గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవెలియన్‌లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్డీఎస్‌ఏ సూచనల మేరకే సుందరిళ్ల, అన్నారం, మేడిగడ్డ - మిగతా3లో



## పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

- ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది
- విపక్షాల ఆందోళనలపై స్పందించిన అమిత్ షా
- పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమే అంటూ వెల్లడి



## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

- కుటుంబసభ్యులందరూ ఒకే చోట ఓటు వేసేలా మార్పులు
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 36,353 పోలింగ్ కేంద్రాలు ఖరారు
- పెరిగిన 368 పోలింగ్ కేంద్రాలు
- కుటుంబసభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు 36,353కు పెరిగాయి. పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35,985 పోలింగ్ ఉన్నాయి. ఎస్‌ఐఆర్‌తో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా జరిగింది. ఒక కుటుంబంలోని సభ్యులందరూ - మిగతా3లో




## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

- 13 మందిపై 20వేల పేజీలతో ఢిల్లీ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
- ఛార్జిషీటులో ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమన్న కోర్టు
- బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచిన


## జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

- 'జమిలి ఎన్నికలపై కోవింద్ గొప్ప సూచనలు చేశారు'
- మాజీ రాష్ట్రపతి బయోగ్రఫీని ఆవిష్కరించిన మోదీ
- రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని మోదీ
- యువత రీల్స్, సోషల్ మీడియా కంటెంట్‌కే పరిమితం కావొద్దన్న మోదీ
- నచ్చిన వారి జీవిత చరిత్రలను చదవాలని సూచన




## 'నీట్ పీజీ పరీక్ష కేంద్రం' మెసేజ్‌ల గందరగోళం

- రాష్ట్రంలోని విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో మెసేజ్‌లు
- సాంకేతిక లోపంతో తప్పు సమాచారం వెల్లిందన్న ఎన్‌బీఈఎంఎస్




హైదరాబాద్

నీట్ పీజీ--2026 పరీక్ష రాసే వైద్య విద్యార్థులను జాతీయ వైద్య విజ్ఞాన పరీక్షల బోర్డు (ఎన్‌బీఈఎంఎస్) సాంకేతిక సమస్య గందరగోళానికి గురిచేసింది. ఆగస్టు 11న పరీక్ష కేంద్రం వివరాలను అభ్యర్థులకు తెలియజేయగా.. తెలంగాణకు చెందిన పలువురు విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో ఎస్‌ఎంఎస్‌లు, ఈ-మెయిల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. అయితే అధికారిక పోర్టల్‌లో అభ్యర్థి ఖాతాలోకి వెళ్లి పరిశీలించగా తెలంగాణలోనే పరీక్ష నగరం కేటాయించినట్టు కనిపించడంతో ఊపిరి పీల్చుకున్నారు. నీట్ పీజీ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 11న పరీక్ష రాసే 'నగరం'వివరాలను - మిగతా3లో



## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు

- విపక్షాలకు ఓం బిర్లా హితవు
- ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచన
- సభను సజావుగా నడిచేందుకు సహకరించాలని విజ్ఞప్తి

# 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్



- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం
- నేడు భూమిపూజ చేయనున్న రేవంత్ రెడ్డి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి రేపు భూమిపూజ
- కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఇళ్ల దరఖాస్తులకు ఈనెల 15 వరకు గడువు

హైదరాబాద్

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 - మిగతా3లో

## 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

- ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం
- రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం



# పెద్దపల్లి జిల్లాలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

14 మండలాలలో శ్వేత-అరుణ పతాకము రెపరెపలు.
దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.
ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.

**రామగుండం కమిషనరేట్ ఆగస్టు12(రన్ న్యూస్)** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో పురుడోసుకున్నదని, కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు, నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల హక్కులు, ప్రభుత్వ విద్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, అనేక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని



అన్నారు. విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా సమితి ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మనీషా, శ్రావణి, ఉర్మిళ, అశ్విని, స్వాతి, శ్రీయ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కులంలో పుట్టిన పాపానికి పేరు చివర తోకలు తప్ప చేతిలో రూపాయి లేక ఆగమవుతున్న రెడ్డి బిడ్డలు!..




**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 12.** రిజర్వేషన్ అనే కంచెను దాటి ఉద్యోగాలు పొందలేక, ఫీజులు కట్టలేక, డొనేషన్లు ఇవ్వలేక, ప్రభుత్వ సహాయం అందక... అడుక్కోవడం చేతకాక... చావలేక, బ్రతకలేక ఎంతోమంది పేద కుటుంబాలు నేటికీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.కుటుంబాన్ని పోషించలేక, పిల్లల చదువులు, తిండి, ఉద్యోగాల కోసం పోరాడుతూ తమ ఆర్థిక పరిస్థితిని భరించలేక బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితిని మనం అర్థం చేసుకోవాలి.రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ఏర్పడింది. నాటి పరిస్థితులు వేరు... నేటి పరిస్థితులు వేరు. కాలానుగుణంగా సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా విధానాలు ఉండాలి.మనం ఏ కులానికి, ఏ మతానికి వ్యతిరేకం కాదు. అందరూ బాగుండాలి... ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలి అనేదే మా ఆకాంక్ష.అదేవిధంగా పేద రెడ్డి కుటుంబాలకు జరుగుతున్న అన్యాయం, వివక్షపై కూడా మనం గళం విప్పాలి. విద్య, ఉద్యోగాలు, ఆర్థిక అభివృద్ధిలో సమాన అవకాశాల కోసం శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడుదాం.రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మన హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం. రెడ్డి సమాజమంతా తమతో నడవాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెం గారి మాధవరెడ్డి కోరారు.

## వరంగల్ తూర్పు 21 డివిజన్ ఎల్బీనగర్ లోని

పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ భవనంలో ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపెల్లి శ్రీనివాస్



**వరంగల్ తూర్పు ఆగస్టు 12 (రన్ న్యూస్)** పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ భవనంలో ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సేవా సంఘం ట్రస్ట్ ఉపాధ్యక్షులు గోరంట్ల రాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సేవా సంఘం ట్రస్ట్ కార్యదర్శి గోషికొండ సుధాకర్ శకుంతల శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం చైర్మన్గా నియమితులైనందులకు పరపతి సంఘం సభ్యులు పిట్టల కోటేశ్వర్ శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం ధర్మకర్తగా నియమితులైనందులకు వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు బైరి మురళీకృష్ణ, సంస్కృతిక కార్యదర్శి ఆకేన వెంకటేశ్వర్లు, కోశాధికారి స్వర్గం దశరథం, ట్రస్ట్ సభ్యులు బింగి మహేష్, గాదె ప్రభాకర్, కందికట్ల సదానందం, బైరి సారంగపాణి, మరియు పరపతి సంఘం సభ్యులు చిలుపూరి మల్లేశం, చింత కింది వేణుగోపాల్, రామ ప్రసాద్, మార్గం శ్రీనివాస్, వేణు, ఉప్పలయ్య, సుధాకర్, జగదీశ్వర్ దాదాపుగా వందమంది సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతులకు అన్యాయం

**వాజేడు, ఆగస్టు 12 (రన్ న్యూస్):** మండలంలోని కృష్ణాపురం, కడెకల్, టేకులగూడెం వంటి ఆదివాసీ గ్రామాలను విస్మరించి గిరిజనేతరులు నివసించే గ్రామాలకు ఏవీటీ మిర్చి బాండ్లు కేటాయించడాన్ని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) మండల అధ్యక్షుడు మోడెం నాగరాజు తీవ్రంగా వ్యతిరేకించారు. ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా, అర్హులైన ఆదివాసీ రైతులను పక్కనపెట్టి ఇతరులకు బాండ్లు ఇవ్వడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. కృష్ణాపురం, కడెకలల్ , టేకులగూడెం గ్రామాల్లో వందలాది ఆదివాసీ కుటుంబాలు మిర్చి సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నాయని, అటువంటి రైతులకు ఏవీటీ ద్వారా లభించే రాయితీలు,



కొనుగోలు అవకాశాలు అందకుండా చేయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు వెంటనే ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి మిర్చి సాగు చేస్తున్న అర్హులైన గిరిజన రైతుల వివరాలను సేకరించి, వారికి ఏవీటీ మిర్చి బాండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జరిగిన కేటాయింపులపై సమగ్రంగా పరిశీలన జరిపి ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వివక్షను కొనసాగిస్తే ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు వాజేడు మండల కేంద్రంలో పెద్దఎత్తున గిరిజన ఉద్యమం చేపడతామని మోడెం నాగరాజు హెచ్చరించారు.

## వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ను పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) కమిటీ సభ్యులు



**నర్సంపేట ఆగస్టు 12 (రన్ న్యూస్)** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కాలు జారి కింద పడి గాయాలు కావడం జరిగింది. ప్రస్తుతం నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నర్సంపేట టౌన్ సెక్రటరీ గాండ్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ, మద్దెల శ్యామ్ కుమార్, కమిటీ సభ్యులు వంగలపుడి శ్రీనివాస్, వడిచర్ల రమేష్ లు జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను కలిసి పరామర్శించడం జరిగిందని అన్నారు.

## కాకతీయుల కాలం నాటి పాఖాల సమీపంలో అరుదైన పాము.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 12.** వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఖానాపురం మండలం అశోక్ నగర్ (పాకాల) సమీపంలో అరుదైన, అత్యంత విషపూరితమైన 'బ్యాండెడ్ క్రైట్' పాము ప్రత్యక్షమైంది. శరీరమంతా నలుపు, పసుపు రంగు చారలతో ఉన్న ఈ సర్పం స్థానికుల కంట పడింది. సమాచారం అందుకున్న గ్రామానికి చెందిన శ్రీకాంత్, శ్రవణ్, నవీన్, ప్రకాష్ అనే యువకులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. పాముకు గానీ, ఎవరికీ గానీ ఎలాంటి హాని కలగకుండా దానిని సురక్షితంగా పట్టుకుని, వెంటనే పాకాల అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎఫ్ ఎస్ ఓ ధర్మ, జయప్రకాష్, విజయ్, రాజు, మహేష్లతో కూడిన అటవీ సిబ్బంది అక్కడికి చేరుకుని పామును ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం దానిని పాకాల అభయారణ్యంలోకి తీసుకెళ్లి సురక్షితంగా విడిచిపెట్టారు. పామును చాకచక్యంగా పట్టుకుని అటవీశాఖకు అప్పగించిన స్థానిక యువకులను అటవీ అధికారులు అభినందించారు.

## చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ అంకిత్‌కు పీ డీ ఎస్ యూ - పీవైఎల్ వినతి

**చర్ల, ఆగస్టు 12(రన్ న్యూస్):** ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం సమర్పించారు. చర్ల మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పీవైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు



కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ.. చర్ల మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ విద్య కోసం భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పలుమార్లు మంత్రులు, కలెక్టర్ల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ తీసుకుని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు పై చదువులు కొనసాగించేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపూర్ సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ కిచెన్‌లో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి

: బల్దియా కమిషనర్ వెంకన్న
ప్రధాన వంటశాలను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**జిడబ్ల్యూఎంసీ, ఆగస్టు 12 (రన్ న్యూస్)** పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్న అన్నపూర్ణ భోజన కేంద్రాలకు ఆహారాన్ని సరఫరా చేసే హరే కృష్ణ ఫౌండేషన్ ప్రధాన వంటశాలలో అత్యున్నత పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని ఎనుమాముల ప్రాంతంలో ఉన్న హరే కృష్ణ ఫౌండేషన్ ప్రధాన వంటశాలను, అనంతరం నూతనంగా నిర్మించిన వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాల నిర్వహణ, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్యాకింగ్ తదితర అంశాలపై నిర్వాహకులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వంటశాల పరిసరాలు, బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నిల్వ ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. వంట పాత్రలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఆహార పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిల్వ చేయాలని సూచించారు. వంట తయారీలో పాల్గొనే సిబ్బంది శుభ్రమైన దుస్తులు, గ్లౌజులు, హెడ్ క్యాప్‌లు తప్పనిసరిగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందించే భోజనం నాణ్యతతో పాటు రుచికరంగా, పరిశుభ్రంగా, వేడిగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆహార తయారీ నుంచి ప్యాకింగ్, పంపిణీ వరకు ప్రతి దశలో పరిశుభ్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. వంటశాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని, పరిసరాల్లో ఎలాంటి అపరిశుభ్రతకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వంటశాల నిర్వాహకులు డ్రెయిన్ ఔట్‌ఫ్లో సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కచ్చా డ్రెయిన్ ఏర్పాటు చేసి నీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఐడీఓసీ పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి అనంతరం నూతనంగా నిర్మించిన వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని కమిషనర్ టి. వెంకన్న సందర్శించారు. కలెక్టరేట్ ఆవరణలో కొనసాగుతున్న ప్లాంటేషన్ పనులను పరిశీలించి, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పరిసరాలతో పాటు అప్రోచ్ రోడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు.

## పాపయ్యపేట విద్యుత్ షాక్ కు గురైన బోడ శివ .

నర్సంపేట మెడికల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 12.** బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన బోడ శివ విద్యుత్ శాఖలో కాంట్రాక్టు పద్ధతిన ఆన్ లైన్ ఉద్యోగిగా పాపయ్యపేట గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్నాడు. పాపయ్య పేట గ్రామంలో విద్యుత్ మరమ్మత్తులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ ద్వారా విద్యుత్ సరఫరా జరగడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పాఠశాల పూర్వ విద్యార్థికి ఘన సన్మానం



**చర్ల, ఆగస్టు 12(రన్ న్యూస్) :** సత్యనారాయణపురం పాఠశాలలో బాల్యంలో విద్యాభ్యాసం చేసి, అనంతరం ఆర్టీసీలో ఉద్యోగం సాధించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి తాతోలు దుర్గాచారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. చిన్ననాటి నుంచే కవిత్వం రాయడం, పాటలు పాడడం వంటి అభిరుచులను పెంపొందించుకున్న దుర్గాచారి, ఉద్యోగ జీవితంతో పాటు సాహిత్య రంగంలోనూ తన ప్రతిభను చాటుకున్నారు. అనేక రచనలు చేసి పలు పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాచారి మాట్లాడుతూ, సత్యనారాయణపురం పాఠశాలలో చదువుకోవడం వల్ల క్రమశిక్షణతో ఎదిగి ఉద్యోగ జీవితంలో రాణించానని తెలిపారు. తన గురువులు నేర్పిన అక్షరాల స్ఫూర్తితోనే కవిత్వం రాస్తున్నానని, తనను తీర్చిదిద్దిన పెద్దలకు, గురువులకు శతకోటి వందనాలు తెలిపారు. పాఠశాలలో తనను సత్కరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# నిష్పక్షపాత జర్నలిజానికే మనుగడ.

జర్నలిజం రాజకీయ పార్టీల కరపత్రం కాకూడదు.
గొంతు లేని వారి గొంతుకై ప్రశ్నించినప్పుడే ప్రజల గుండెల్లో శాశ్వతంగా జర్నలిజం నిలుస్తుంది.
దాస్ మాతంగి.అక్షిత పత్రిక చీఫ్ ఎడిటర్.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 12.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.**ఐనిష్పక్షపాతమైన జర్నలిజానికి చిన్న,పెద్ద అని తేడాలేమి ఉండవని నిజాయితీతో రాసే వార్తలు బట్టే పత్రిక యొక్క విలువ నిలబడగలుగుతుందని అక్షిత జాతీయ తెలుగు పత్రిక చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి అని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాల అక్షిత జాతీయ దినపత్రిక జర్నలిస్టుల సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లాల బ్యూరో చీఫ్, "డాక్టర్" పాలడుగుల,సురేందర్. అధ్యక్షతన కరీమాబాద్ లోని కమ్యూనిటీ రిసోర్సెంటర్ లో నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దాస్ మాతంగి మాట్లాడుతూ, జర్నలిజం అంపశయ్య పైన ఉన్నదని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత పత్రికా రంగానికి నిజమైన జర్నలిస్టుల ద్వారానే లభిస్తుందని నిజమైన జర్నలిజం బతకాలంటే ప్రజల పక్షాన సామాజిక కోణంలో రాజకీయాలకు కొమ్ముకాయకుండా నిష్పక్షపాతంగా ప్రజల ముందు ఉంచినప్పుడు మాత్రమే సమాజంలో జర్నలిజం మనగలుగుతుందని అన్నారు. జర్నలిజం కరపత్రం కాకూడదని జర్నలిజం విలువలు కాపాడేందుకు మంచికి వాట్సప్ ఇతర గ్రూపుల్లో వచ్చే వార్తలను వార్తగా రాయలకూడదని విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించినాకే వార్తలు ప్రచురించే విధంగా వ్యవహరించాలని, అనవసరపు నిడిది పెంచకుండా అవసరం ఉన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రచురించేందుకు జాగ్రత్తలు తీసుకొని వార్తలు సేకరించిన జర్నలిస్ట్ దానిని పరిశీలించి ఎడిట్ చేసి పంపించినట్లయితే డెస్క్ లో సమస్యలు తలెత్తకుండా వార్తా విషయం స్పష్టంగా ప్రచురితమవుతుందని అంతేతప్ప ఎవరి మెప్పుకోసం పత్రికలు జర్నలిజం అబాసపాలు కాకూడదని జర్నలిస్టులకు సూచించడం జరిగింది. జర్నలిస్టు నిష్పక్షపాతంగా వార్తలు రాసి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కారం చేసేందుకు అన్యాయానికి గురవుతున్న వారి ఆక్రందనలు దృష్టికి వస్తే సంబంధిత శాఖ అధికారులకు విషయాన్ని తెలిసేలా వారికి న్యాయం చేసే విధంగా జర్నలిజం కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్,రాజకీయ విశ్లేషకులు" డాక్టర్" తిరునహరి,శేషు. మాట్లాడుతూ జర్నలిజం కొంతమంది స్వార్ధాలకు తలగరాదని సమస్యను ఉన్నది ఉన్నట్టుగా వ్యక్తపరిచి నోరులేని సామాన్య జనం యొక్క గొంతుకై వారి సమస్యల పరిష్కారం సాధనకు కృషి చేసేలా ఉండాలని రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా కొన్ని మీడియాలను ఏర్పాటు చేసుకున్న ఈ తరుణంలో నిష్పక్షపాతమైన జర్నలిజం తో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రభుత్వాల కళ్ళు తెరిపిస్తున్న అక్షిత జాతీయ దినపత్రిక జర్నలిస్టులు ఎడిటర్ చేస్తున్న కృషి సమాజ మార్పుకు ఎంతగానో ఉపయోగపడుతుందని యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రచురిస్తున్న నిలుస్తాయి అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ జర్నలిజం అధ్యాపకుడు కంజర్ల, నరసింహ రాములు. మాట్లాడుతూ వార్త క్రమంలో కొన్ని పద్ధతులు పాటించాలని ఎప్పుడు, ఏమిటి, ఎవరు, ఎందుకు, ఎలా అనే పద్ధతిలో వార్త నిర్మాణం ఉండాలని అధికార పార్టీకి వంత పాడుతూ జర్నలిజం విలువలు తగ్గించకుండా నిజాన్ని నిర్భయంగా రాసే విధంగా జర్నలిస్టులు తమ యోగ్యతలు పెంచుకోవాలని వార్త నిర్మాణ పద్ధతులు నేర్చుకుని అధికారుల నుంచి అధికార పార్టీ నేతల నుంచి నిజాన్ని రాబట్టి ప్రజలకు మేలు చేసే విధంగా వార్త విషయాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే వార్త సేకరించాక ప్రచురించే ముందు ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అప్పుడే పత్రిక నిబద్ధత నిజాయితీ జర్నలిస్టు క్రెడిబిలిటీ పెరుగుతుందని వార్తకు గుర్తింపు వస్తుందని అన్నారు. రాజకీయ నేతలు పంపే వార్తలు ఉన్నది ఉన్నట్టుగా ప్రచురిస్తే వార్తకు విలువ ఉండదని వార్తాలోని సారాంశాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకొని జర్నలిస్టు వార్తలోని అర్థాన్ని మాత్రమే రాసే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్, జర్నలిస్ట్, టి. డబ్ల్యూ. జే.ఎఫ్. వరంగల్ జిల్లా, అధ్యక్షులు, విజయ్ కుమార్. మాట్లాడుతూ, వార్త ప్రచురించే ముందు జర్నలిస్ట్ లోతైన విశ్లేషణ చేసి పూర్తి సమాచారం సేకరించిన తర్వాతే వార్తను పరిగణలోకి తీసుకోవాలి. కానీ ఎవరో చెప్పింది విని వాట్సాప్ గ్రూప్ లో వచ్చింది ప్రచురించడం వల్ల వార్తాపత్రిక తో పాటు జర్నలిస్టు విలువలు కూడా దిగజారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లాల జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్ట్ ,చుంచు, ఐలయ్య. పాషా భాయి ఆకోజు, సాంబయ్య, వడగం శ్రీనివాస్, గిరి సునీల్, అక్షిత కాశిబుగ్గ, మండల, పాత్రికేయులు,రాంపల్లి శ్రీనివాస చారి,జీ అశోక్, కొండమీది రాజన్ బాబు, గోపాల్ రెడ్డి, ఎం వెంకట్, ఎస్ వెంకటేష్, పాలడుగుల నిర్మల నికిత, తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..ప్రతి హృదయంలో దేశభక్తి

దేశం కోసం సేవ చేసిన మాజీ సైనికులకు ఘన సత్కారం.
వాకర్స్‌కు జాతీయ పతాకాల పంపిణీ--
మాజీ సైనికులకు ఘన సన్మానం..

**రామగుండం కమిషనరేట్ ఆగస్టు12(రన్ న్యూస్)** భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పీజీ కాలేజ్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు జాతీయ పతాకాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి సేవలందించిన మాజీ సైనికులను కందుల సంధ్యారాణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. దేశం కోసం సేవ చేసిన వీర సైనికులను గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, వారిని సన్మానించుకోవడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎస్. గంగరాజు, ఈ. శ్రీను, పి. భాస్కర్, కార్తీక్, ఎం. జర్మయ్య, టి. రాముడు, ఎ. అంబారావు, వి. శ్రీనివాస్, లక్ష్మణ్ సింగ్, ఎన్. శంకర్, ఎస్.కె. నజీబ్, ఎస్. సుధాకర్, శ్యాం కుమార్, నాగరాజు, సంతోష్, నరసింహులు, రాంబాబు, బి. పోచన్నలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారతదేశంలో జన్మించడం, భారతీయులుగా జీవించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. భారతదేశం సమానత్వానికి ప్రతిరూపమని, మన సంస్కృతి--సంప్రదాయాలకు నిలయమని, ఎందరో మహనీయుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని, జాతీయ ఐక్యతను, సమగ్రతను చాటాలని రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం మన దేశ సమగ్రత, ఐక్యత, దేశభక్తిని చాటే గొప్ప సందర్భమని, ఆగస్టు 10నుంచి 15వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై తమ దేశభక్తిని చాటాలని కోరారు. భావితరాలకు దేశభక్తి, జాతీయ ఐక్యత విషయంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం వాకర్స్, మాజీ సైనికులతో కలిసి దేశభక్తి



నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతా కీ జై, వందే మాతరం తదితర నినాదాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ నాయకులు కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, బండారి శ్యామ్ పటేల్, జక్కన బాలు, ఆకునూరి రమేష్, జక్కుల ప్రవీణ్, వెల్తూరి సరిత--రాజయ్య, ఏరుకొండ తిరుపతి, మీస వికాస్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు మెమొరాండం




**చర్ల ఆగస్టు 12 (రన్ న్యూస్) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యూ ఎస్ పీ సీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల తహసీల్దార్‌కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్, ఏ టీ ఎఫ్ నాయకుడు పి. నాగేశ్వరరావు, టీ ఎస్ యూ టీ ఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని, 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు మెమొరాండాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నా, 29న రాష్ట్ర కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని, అందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 22 నెలల పీఆర్సీని అమలు చేయకుండా జాప్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 37 నెలలు గడిచినా పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. వెంటనే పీఆర్సీ నివేదికను తీసుకొచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ అమలులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులు తమ సమస్యల కోసం పోరాటం చేస్తే ప్రజా సంక్షేమం గుర్తుకు వస్తుందని, ఉపాధ్యాయులు ఉద్యమిస్తే విద్యార్థుల చదువులు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగం, విద్యార్థుల సమస్యలేనని స్పష్టం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, జెన్‌జీ యువత ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 27 వేల పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని ప్రకటించడం వల్ల గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు 20 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ నాయకులు పి. నాగేశ్వరరావుతో పాటు టీ ఎస్ యూ టీ ఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ, వసంత, పి. రాధ, టి. జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, ఎస్. బాలకృష్ణ, బి. సర్వేశ్వరరావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాష్, రవి, స్వర్ణలత, ప్రవల్లిక, అమ్మాజి, సమ్మక్క, సావిత్రి, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు. టాప్రా నాయకులు పి. నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## వరంగల్ లో పండ్ల మార్కెట్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలి

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వినతి
పత్రం అందజేసిన రైతు సంఘాల నాయకులు



**వరంగల్ ఆగస్టు 12 (రన్ న్యూస్)** వరంగల్ లో రైతుల ప్రయోజనాల కోసం పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేయాలని వరంగల్ పండ్ల మార్కెట్ భూ సాధన కమిటీఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రైతు సంఘాల నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హన్మకొండలోని ఆయన నివాస గృహంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా రైతులకు ఒక వేదికగా ఉండాల్సిన పండ్ల మార్కెట్ లేదని దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘాల నాయకులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హోల్ సేల్ గా అమ్ముకోవడానికి వరంగల్ నగరానికి రైతులు అన్ని రకాల పండ్లను తీసుకొచ్చి అమ్ముకుంటారని వారు తెలిపారు. పళ్ళు అమ్ముకోవడానికి శాశ్వతంగా స్థల నిర్మాణం లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వరంగల్ నగరానికి చుట్టూ ఉండే గ్రామీణ ప్రాంతానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూముల్లో గాని లేదా ప్రైవేటు భూమి కొనుగోలు చేసి కానీ 30 ఎకరాలలో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేయాలని వారు ఆయన ను కోరారు. ఎమ్మెల్యే గారిని కలిసిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క మొగిలి అఖిల భారత రైతు సమాఖ్య ఏఐ కెఎఫ్ జిల్లా నాయకులు ఐత నగేష్ అఖిలభారత కిసాన్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు సుదమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఎంజీఎం ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, ఆగస్టు 12 (రన్ న్యూస్)** జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బుధవారం ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలోని కంప్లైంట్ బాక్స్‌ను పరిశీలించారు. అనంతరం వివిధ వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి వైద్యం అందుతున్న తీరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సమస్యలపై వివరాలను తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంజీఎం డైట్ సెంటర్‌ను సందర్శించి అక్కడి పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రోగులకు అందించే డైట్ సెంటర్, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత ఇన్‌చార్జిలను ఆదేశించారు. ఈ సందర్శనలో ఎంజీఎం సూపరింటెంట్ డాక్టర్ రామ్ కుమార్,డాక్టర్ అశ్విన్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు


## స్టైఫండ్ పెంపు కోసం నిరవధిక సమ్మెకు బీ.ఆర్.ఎస్ .రాష్ట్ర నాయకులు, రంజిత్ రెడ్డి సంఘీభావం.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 12.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ నగరంలోని లక్ష్మీపురం ఆయుర్వేదిక్ వైద్యశాల ముందు ఆయుష్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్ ) ఆధ్వర్యంలో స్టైఫండ్ పెంపు డిమాండ్‌తో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు బీ.ఆర్.ఎస్.పార్టీ, రాష్ట్ర నాయకులు, దుగ్గెంపూడి, రంజిత్ రెడ్డి. సంఘీభావం ప్రకటించారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన, రంజిత్ రెడ్డి, విద్యార్థులు అలాగే వైద్యుల న్యాయమైన డిమాండ్లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయుష్ విద్యార్థులు, వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, స్టైఫండ్‌ను తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయుష్ వైద్య విద్యార్థులు దేశ ఆరోగ్య రంగానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి కష్టానికి తగిన గౌరవం, ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మె చేస్తున్న వారికి బీ.ఆర్.ఎస్. పార్టీ,తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ జే.ఏ.సీ. నాయకులు, వైద్య విద్యార్థులు, బీ.ఆర్.ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూముల రక్షణకై నిరాహార దీక్ష

సమస్య పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదు



**చర్ల, ఆగస్టు 12(రన్ న్యూస్):** చర్ల మండలంలోని సాయిబాబా గుడి పక్కన సర్వే నంబర్ 117లో ఉన్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మహా రుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు ఆలయ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గత రెండేళ్లుగా రెవెన్యూ అధికారులకు, ప్రస్తుత తహసీల్దార్‌కు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. 50 సార్లకు పైగా వినతిపత్రాలు ఇచ్చినా నోటీసులు జారీ చేస్తామని, నివేదిక తయారు చేస్తామని చెప్పడం తప్ప సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆక్రమణదారులు అక్కడే నివాసం కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఆలయ భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూ వ్యవస్థ విఫలమైందని మండిపడ్డారు. ఈ వైఖరి హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం చేపట్టిన నిరాహార దీక్షకు మండల ప్రజలు, హిందూ సమాజం, వివిధ దేవాలయాల కమిటీలు మద్దతు ఇవ్వాలని కొండా చరణ్ కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు దీక్షను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఆలయ భూములను రక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిబిరానికి శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అలాగే చర్ల మండల యువజన నాయకులు, ప్రముఖ న్యాయవాది పరిటాల సంతోష్, లోక్ రక్షక్ పార్టీ నాయకులు కొండా ప్రమోద్, మహిళా రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షురాలు చిట్టిమల్ల సుజాత, మైనారిటీ రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. భాష తదితరులు మద్దతు తెలిపారు. మంత్రులు, కలెక్టర్ల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ తీసుకుని చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు పై చదువులు కొనసాగించేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపూర్ సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం

**బాపట్లలో 'వర్తలాప్' మీడియా అవగాహన సదస్సు ప్రారంభం**

**బాపట్ల, ఆగస్టు 12 (రన్ న్యూస్):** జిల్లా, గ్రామీణ ప్రాంతాల పాత్రికేయులకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించేందుకు బాపట్లలో బుధవారం 'వర్తలాప్' మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ ఒకరోజు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని, ప్రజలను చైతన్యపరచడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాలానుగుణంగా సంప్రదాయ మాధ్యమాలతో పాటు డిజిటల్ మాధ్యమాలు కూడా విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. పాత్రికేయులు నైతిక విలువలను పాటిస్తూ వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలను ప్రజలకు అందించాలని కలెక్టర్ సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం వేగంగా ప్రజలకు చేరుతున్నందున తప్పుడు సమాచారాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ డైరెక్టర్ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, పాత్రికేయుల మధ్య సమాచార వారధిగా తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అధికారిక, విశ్వసనీయ సమాచారాన్ని పాత్రికేయులకు అందిస్తున్నట్లు చెప్పారు. సంచలనాత్మక వార్తలకంటే అభివృద్ధి జర్నలిజానికి, ప్రజలకు స్ఫూర్తినిచ్చే విజయగాథలకు పాత్రికేయులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను పరిశీలించడం, తప్పుడు సమాచారాన్ని గుర్తించి అడ్డుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సదస్సులో వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం ప్రొఫెసర్ డా. జి. అనిత సమర్థవంతమైన సమాచార ప్రసారం, జర్నలిజంలో నైతిక విలువలపై వివరించారు. సీనియర్ పాత్రికేయుడు శ్రీ సాంబశివరావు బాపట్లలో పర్యాటక రంగ అభివృద్ధిలో



పాత్రికేయులకు ఉన్న అవకాశాలపై ప్రసంగించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె. శివకృష్ణ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖి చర్చలో పాత్రికేయులు కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాలు, సందేహాలను అధికారులతో పంచుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సమాచారాన్ని ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని వక్తలు పేర్కొన్నారు.

## విద్యార్థులతో కలిసి అసంపూర్తి భవనం వద్ద యువత నిరసన

**తేగడ హైస్కూల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్**



**చర్ల, ఆగస్టు 12(రన్ న్యూస్):** చర్ల మండల పరిధిలోని తేగడ ప్రభుత్వ హైస్కూల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల భవనం వద్ద బుధవారం విద్యార్థులతో కలిసి స్థానిక యువత నిరసన చేపట్టింది. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. 2020--21 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్ఎఫ్సీ నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికీ, భవనం పైన విద్యుత్ లైన్ ఉండటంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గ్రామస్తులు తెలిపారు. నిర్మాణానికి ముందు స్థలాన్ని, విద్యుత్ లైన్ల పరిస్థితిని సరిగా పరిశీలించకుండా పనులు ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. పాఠశాల ఆవరణలో తగినంత స్థలం ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రజాధనం వృథా అవుతోందని యువత ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువ నాయకుడు పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువ న్యాయవాది పరిటాల సంతోష్ మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన భవనంపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు శ్రీను, రాజు, పెద్దిరెడ్డి, నిరంజన్, నవీన్, పరిటాల సంతోష్, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన, మాజీ సర్పంచ్,

**ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ**



**మంగపేట ఆగస్టు 12 (రన్ న్యూస్ )** మంగపేట మండలం మల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులుపాయం లక్ష్మయ్య మృతి చెందగా వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చినా మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ వీరి వెంట మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్, మల్లూర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు సోయం ఈశ్వర్,నర్సింహాసాగర్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు, కుంట ఏడుకొండలు, కోరం నర్సింహులు , చిన్నల చక్రధర్, యాలం కాంతరావు, యర్రంగారి లక్ష్మి నారాయణ,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్,గౌని రమేష్,అజ్జు, నూతిలకంటి గౌరి శంకర్, తదితరులు పాలుగోన్నారుసరి అనే నిబంధనను తొలగించాలి. అదే విధంగా లాంగ్ జంప్ పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తునట్టు 3.6 మరియు 3.8 మీటర్లు ఎంపిక విధానం అమలు జరుగుతుంది. తెలంగాణలో 4. మీటర్లు పెట్టడం సరికాదు.....!దానిని సవరించి 3.8 లేదా 3.6 మీటర్లు కు కుదించాలని నిరుద్యోగులు పెద్ద ఎత్తున టీజెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కలిసి వినతిపత్రం అందించారు..ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లె వినయ్, ఆశప్ప, విద్యార్థి జన సమితి నాయకులు పేరాల ప్రశాంత్,(వీ జె ఎస్ ఓ యూ ) విద్యార్థి నాయకులు కడారి రమేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు డప్పు గోపి, హన్మంత్ రెడ్డి మరియు నిరుద్యోగ జేఏసీ నాయకులు అశోక్ సార్ వారితో పాటు నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీసు ఉద్యోగ నియామకాల్లో ..

**జి.ఓ నం. 31 తో కానిస్టేబుల్ కు వయసు 32 నుండి నుంచి 34 వరకు..**

**ఎస్ఐ కి 34 నుండి 37 వరకు వెసులుబాటు కల్పించాలి..**



**హైదరాబాద్ ఆగస్టు 12 (రన్ న్యూస్)** కానిస్టేబుల్ కు వయసు 32 నుండి నుంచి 34 వరకు.. ఎస్ఐ కి 34 నుండి 37 వరకు వెసులుబాటు కల్పించాలి. ఫైర్ కానిస్టేబుల్స్ మహిళలకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలి. అదే విధంగా లాంగ్ జంప్ పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తునట్టు 3.6 మరియు 3.8 మీటర్లు ఎంపిక విధానం అమలు జరుగుతుంది. తెలంగాణలో 4. మీటర్లు పెట్టడం సరికాదు.....!దానిని సవరించి 3.8 లేదా 3.6 మీటర్లు కు కుదించాలని నిరుద్యోగులు పెద్ద ఎత్తున టీజెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కలిసి వినతిపత్రం అందించారు..ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లె వినయ్, ఆశప్ప, విద్యార్థి జన సమితి నాయకులు పేరాల ప్రశాంత్,(వీ జె ఎస్ ఓ యూ ) విద్యార్థి నాయకులు కడారి రమేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు డప్పు గోపి, హన్మంత్ రెడ్డి మరియు నిరుద్యోగ జేఏసీ నాయకులు అశోక్ సార్ వారితో పాటు నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయం లో, చండీ హోమం, అన్న ప్రసాద వితరణ.





**రన్ న్యూస్ :ఆగస్ట్. 12.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** నేడు అనగా 12.08.2026.బుధవారం నాడు,అమావాస్య పురస్కరించుకొని,శ్రీ రంగనాయక,దేవాలయ కమిటీ చైర్మన్,గోసికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు,నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్ పిట్టల కోటేశ్వర్, మెడకుర్తి లోకేష్ రేణుక దంపతుల, సమక్షములో,అలాగే ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో, నేడు ఉదయం చండి హోమం నిర్వహించడం జరిగింది. హోమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. నేడు అమావాస్య సందర్భంగా మధ్యాహ్నం గం.1.30.ల నుండి అన్న ప్రసాదాలు ప్రారంభించడమైనది. అధిక సంఖ్యలో భక్తులు సుమారు 150 మంది భక్తులు అన్న ప్రసాదా లను స్వీకరించారు.అన్న ప్రసాద వితరణ దాతలు,గోసికొండ శకుంతల సుధాకర్ చైర్మన్ వారు పాల్గొనడం జరిగింది.

# తప్పు రైతుదా.. వ్యవస్థదా?



**వరి వద్దంటున్నారు.. ప్రత్యామ్నాయ పంటలకు భరోసా ఏది?**

**తెలంగాణ ఆగస్టు 12 (రన్ న్యూస్)** వర్షపాతంలో అనిశ్చితి వేళ పంటల వైవిధ్యం అవసరమే.. కానీ రైతు పంట మార్చేలా మార్కెట్ భరోసా, ప్రభుత్వ విధానాలు, క్షేత్రస్థాయి సేవలు సిద్ధంగా ఉన్నాయా? విత్తనం వేయడానికి ముందు రైతు ఆకాశం వైపు చూస్తాడు. వాన కోసం ఎదురుచూస్తాడు. నేలలో తేమ కనిపిస్తే విత్తనం వేస్తాడు. మొలక వచ్చిన నాటి నుంచి పంట చేతికొచ్చే వరకు కంటికి రెప్పలా కాపాడతాడు. పురుగు కనిపిస్తే మందు.. పోషక లోపం కనిపిస్తే ఎరువు.. నీటి అవసరం ఉంటే అప్పు తెచ్చయినా సాగునీరు. పెట్టుబడులు పెరిగినా వెనక్కి తగ్గడు. ఎందుకంటే ఆ పంటపైనే అతడి కుటుంబ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కానీ రైతు కష్టానికి చివరి మెట్టు చేరేసరికి మరో అనిశ్చితి ఎదురవుతుంది. పంట చేతికొచ్చింది.. మరి ధర ఎంత? పెట్టుబడులు పెరుగుతున్నాయి. వాతావరణం మారుతోంది. మార్కెట్ పరిస్థితులు మారుతున్నాయి. అయినా రైతు ఆదాయంలో మాత్రం స్థిరత్వం కనిపించడం లేదు. ఇక వాతావరణ మార్పులు వ్యవసాయాన్ని మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ఒకప్పుడు కాలానుగుణంగా వస్తాయని భావించిన వర్షాలు ఇప్పుడు ఎప్పుడు వస్తాయో.. ఎంత వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఒకసారి దీర్ఘకాల వర్షాభావం.. మరోసారి ఒక్కసారిగా భారీ వర్షాలు. వర్షపాతం మొత్తంకన్నా పంటకు అవసరమైన సమయంలో వర్షం పడిందా లేదా అన్నదే కీలకంగా మారుతోంది. ఈ పరిస్థితుల్లో నీటిని అధికంగా వినియోగించే పంటల నుంచి తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని నిపుణులు సూచిస్తున్నారు. పంటల వైవిధ్యం పెరగాలి. నీటి వినియోగం తగ్గాలి. ఇందులో సందేహం లేదు. కానీ రైతు ముందున్న ప్రశ్న మాత్రం అలాగే ఉంది. 'వరి వద్దంటున్నారు.. మరి ఏ పంట వేయాలి?' ఆ పంటకు మార్కెట్ ఎక్కడ? పెట్టుబడి ఎంత? దిగుబడి ఎంత? ధర ఎంత? పంట దెబ్బతింటే నష్టాన్ని ఎవరు భరిస్తారు? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా కేవలం 'పంట మార్చండి' అని చెప్పడం ఎంతవరకు సమంజసం? రైతును మార్చే ముందు.. రైతుకు మార్గం చూపాలి. పంటను మార్చే ముందు.. మార్కెట్‌ను సిద్ధం చేయాలి. సాగు విధానాన్ని మార్చే ముందు.. భరోసా కల్పించాలి. లివరినే ఎందుకు ఎంచుకుంటున్నాడు? రైతు వరినే ఎందుకు సాగు చేస్తున్నాడో ముందుగా అర్థం చేసుకోవాలి.వరి సాగు అతనికి తెలుసు. విత్తనం ఎక్కడ దొరుకుతుందో తెలుసు. ఎరువులు ఎలా వేయాలో తెలుసు. తెగుళ్లు వస్తే ఎవరిని సంప్రదించాలో తెలుసు. కోత, నూర్పిడి నుంచి విక్రయం వరకు ఒక వ్యవస్థ అతనికి పరిచయం. అన్నింటికంటే ముఖ్యంగా.. పంట పండిన తర్వాత ఎక్కడ అమ్ముకోవాలో రైతుకు తెలుసు. కొనుగోలు కేంద్రం ఉంటుందనే నమ్మకం ఉంది. ప్రభుత్వ సేకరణపై ఒక భరోసా ఉంది. అందుకే రైతు వరిని కేవలం అలవాటుతో కాదు.. భరోసాతో సాగు చేస్తున్నాడు. మరి వరి సాగును తగ్గించమంటే.. ఆ భరోసాకు ప్రత్యామ్నాయం ఎవరు ఇస్తారు? పంట మార్పు.. మాటల్లో సులభం! 'వరి తగ్గించండి.. కంది వేయండి. మినుము వేయండి. చిరుధాన్యాలు సాగు చేయండి' అని చెప్పడం సులభమే. కానీ రైతు పొలంలోకి వెళ్లి చూస్తే అసలు సమస్య తెలుస్తుంది. కొత్త పంట అంటే కొత్త విత్తనం. కొత్త సాగు పద్ధతి.



కొత్త తెగుళ్లు. కొత్త పెట్టుబడి. కొత్త మార్కెట్. కొత్త రిస్క్. ఏ రకం విత్తనం? ఎప్పుడు విత్తాలి? ఎకరాకు ఎంత పెట్టుబడి? ఏ ఎరువులు? ఏ పురుగు మందులు? పంట చేతికొస్తే ఎవరికి అమ్మాలి? పంట మార్చడం అంటే విత్తనం మార్చడం కాదు.. రైతు మొత్తం నిర్ణయ ప్రక్రియను మార్చడం. అది కేవలం సమావేశాలతో.. కరపత్రాలతో.. ప్రకటనలతో సాధ్యం కాదు. రైతు పొలం వద్దకు వ్యవస్థ వెళ్లేదెప్పుడు? రైతులకు అవగాహన కల్పించామని అధికారులు చెబుతుంటారు. కానీ రైతు నిర్ణయాన్ని మార్చడానికి అవగాహన కార్యక్రమాలు మాత్రమే సరిపోతాయా? ప్రత్యామ్నాయ పంటను రైతు పొలంలో చూపించాలి. ఒక గ్రామంలో కొన్ని ఎకరాలను ఎంపిక చేసి నమూనా సాగు చేపట్టాలి. పెట్టుబడి ఎంత? దిగుబడి ఎంత? నికర ఆదాయం ఎంత? మార్కెట్ ఎక్కడ? అన్నది రైతు కళ్లముందు కనిపించాలి. ఎందుకంటే రైతు మాటకంటే.. తన పొలంలో కనిపించిన ఫలితాన్ని ఎక్కువగా నమ్ముతాడు. అందుకే పంట మార్పు ప్రచారం కార్యాలయాల్లో కాదు.. రైతు పొలంలో మొదలవ్వాలి. మార్కెట్ లేకుండా పంట మార్పు ఎలా? ఇదే అసలు సమస్య.. వరి పండితే ఎక్కడ అమ్మాలో రైతుకు తెలుసు. మరి కంది పండితే? మినుము పండితే? కొర్ర, సజ్జ, రాగి పండితే? కొనేవారు ఎవరు? ప్రభుత్వ కొనుగోలు ఉంటుందా? ప్రాసెసింగ్ పరిశ్రమలు ఎక్కడ? నిల్వ సదుపాయాలు ఉన్నాయా? ధర పడిపోతే రక్షణ ఏది? ఈ ప్రశ్నలకు పంట వేసే ముందే సమాధానం ఉండాలి. రైతు విత్తనం వేసే రోజే.. 'నీ పంటను ఈ సంస్థ కొనుగోలు చేస్తుంది. ఇంత ధరకు మార్కెట్ ఉంది. ధర పడిపోయినా కనీస రక్షణ ఉంటుంది' అనే నమ్మకం కల్పించాలి. అప్పుడే రైతు పంట మార్చడానికి ముందుకొస్తాడు.తక్కువ నీరు.. ఎక్కువ లాభం ఎక్కడ? సజ్జ, రాగి, కొర్ర, సామ, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ వంటి పంటలు తక్కువ నీటితో సాగయ్యే అవకాశమున్న పంటలే. కానీ తక్కువ నీరు అవసరమవుతుందని మాత్రమే రైతు పంట మార్చడు. రైతుకు కావాల్సింది నీటి పొదుపుతో పాటు ఆదాయం. తక్కువ నీరు అవసరమయ్యే పంట అంటే తక్కువ రిస్క్ ఉన్న పంట అని కాదు. వరికి ప్రత్యామ్నాయంగా మరో ఒక్క పంటను నిలబెట్టడం కూడా సరైన పరిష్కారం కాదు. పత్తిలో పురుగుల బెడద.. ధరల ఒడిదుడుకులు. మిర్చిలో అధిక పెట్టుబడి.. మార్కెట్ రిస్క్. కొన్ని పప్పు, చిరుధాన్య పంటల్లో కొనుగోలు వ్యవస్థ బలహీనంగా



ఉండొచ్చు. అందుకే ఒక పంటకు ప్రత్యామ్నాయం మరో పంట కాదు.. పంటల వైవిధ్యమే అసలు రక్షణ. వర్షం ఎంత కాదు.. ఎప్పుడు? వర్షపాతం మొత్తం ఎంత అన్నదే కాదు.. పంటకు అవసరమైన సమయంలో వర్షం పడిందా? అన్నదే ముఖ్యం. విత్తే సమయంలో తేమ లేకపోయినా నష్టమే. మొలక దశలో వర్షాభావం వచ్చినా నష్టమే. పూత దశలో నీటి కొరత వచ్చినా దిగుబడి తగ్గుతుంది. మరోవైపు కోత సమయంలో కురిసే భారీ వర్షం పంటను దెబ్బతీయొచ్చు. అందుకే వాతావరణ సమాచారం కేవలం 'వర్షం పడుతుంది' అనే హెచ్చరికగా ఉండకూడదు. 'ఈ సమయంలో విత్తండి.. ఈ దశలో వర్షాభావం ఉండొచ్చు.. నీటి పొదుపు కోసం ఈ చర్య తీసుకోండి' అనే క్షేత్రస్థాయి సలహాగా మారాలి. రైతు మారాలి.. వ్యవస్థ కూడా! రైతు కూడా మారాల్సిందే. నీటి లభ్యతను బట్టి పంటను ఎంచుకోవాలి. పంటల వైవిధ్యం పాటించాలి. సాగు ఖర్చును తగ్గించుకోవాలి. మార్కెట్‌ను ముందుగానే తెలుసుకోవాలి. కానీ రైతు మారడానికి అవసరమైన వాతావరణాన్ని ఎవరు కల్పించాలి? నాణ్యమైన విత్తనం.. శాస్త్రీయ సాగు సలహా.. క్షేత్రస్థాయి సాంకేతిక సేవలు.. మార్కెట్.. నిల్వ సదుపాయాలు.. ధర రక్షణ.. పంట బీమా.. ఇవన్నీ లేకుండా మార్పు బాధ్యతను రైతుపైనే వేయడం ఎలా న్యాయం?వ్యవసాయ విధానాల కొలమానం మారాలి ఇకపై వ్యవసాయ విజయాన్ని కేవలం సాగు విస్తీర్ణంతో కొలవడం ఆపాలి.ఎకరాకు రైతు ఆదాయం ఎంత? ఎంత నీరు ఆదా అయింది? పెట్టుబడి ఎంత తగ్గింది? మార్కెట్ భరోసా ఎంత పెరిగింది? రైతు రిస్క్ ఎంత తగ్గింది? ఇవే పంట మార్పు విజయానికి కొలమానాలు కావాలి. నీరు ఆదా చేశామని చెప్పుకుంటూ రైతు ఆదాయం తగ్గితే.. ఆ పంట మార్పు నిజంగా విజయవంతమైనట్టా? లితప్పు రైతుదా.. వ్యవస్థదా? రైతు మారాలి. అవును.. మారాలి. కానీ రైతును మాత్రమే మార్చాలని చూడకూడదు. వరి సాగుకు భరోసా ఇచ్చిన వ్యవస్థ.. ప్రత్యామ్నాయ పంటలకు కూడా అదే స్థాయి భరోసా ఇవ్వాలి. విత్తనం నుంచి సాగు వరకు.. సాగు నుంచి మార్కెట్ వరకు.. మార్కెట్ నుంచి ధర వరకు.. ధర నుంచి బీమా వరకు.. రైతు వెంట వ్యవస్థ నడవాలి. 'వరి వద్దు' అని చెప్పడం చాలా సులభం. కానీ 'మరి ఏ పంట? ఎంత పెట్టుబడి? ఎంత ఆదాయం? ఎక్కడ అమ్మాలి? ధర పడిపోతే ఏం చేయాలి?' అనే రైతు ప్రశ్నలకు సమాధానం చెప్పడం అసలైన విధానం. ఎందుకంటే రైతు పొలంలో కేవలం పంటను మాత్రమే పండించడు. తన కుటుంబ భవిష్యత్తును పండిస్తాడు. వర్షాల అనిశ్చితి భవిష్యత్తుకు హెచ్చరిక. నీటి కొరత పంటల మార్పును తప్పనిసరి చేయవచ్చు. కానీ ఆ మార్పు పేరుతో రైతు ఆదాయాన్ని పణంగా పెట్టకూడదు. రైతును మార్చే ముందు వ్యవస్థ మారాలి. వరి తగ్గించే ముందు ప్రత్యామ్నాయ పంటకు భరోసా పెంచాలి. పంట మార్పు కోరే ముందు మార్కెట్ సిద్ధం చేయాలి. 'వరి వద్దు' అనడం విధానం కాదు.'మరి ఏ పంట? ఎంత ఆదాయం? ఎక్కడ అమ్మాలి?' అనే ప్రశ్నలకు సమాధానం చెప్పడమే విధానం. అప్పుడే పంట మార్పు ప్రభుత్వ ఆదేశంగా కాకుండా.. రైతు నమ్మకంతో తీసుకునే నిర్ణయంగా మారుతుంది. అప్పుడే వాతావరణ మార్పుల మధ్య కూడా రైతు భవిష్యత్తుకు నిజమైన భరోసా లభిస్తుంది.

జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు